Date : 19-Oct-2011 Edition : Hyderabad Page No.: 8 Page Name: n.a. Size: 95 sq. cm

Sector: FMCG Circulation: 309422 AVE: INR 31348.50 Frequency: Daily

Publication: Eenadu Title: Double digit growth in sales

News Monitored for: Pepsi - Brands

# విక్రయాల్లో రెండంకెల వృద్ధి

## పెప్సికో ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రుచిరా

హైదరాబాద్, న్యూస్‌టుడే: పెప్సికో విక్రయాల్లో రెండంకెల వృద్ధి నమోదవుతోందని సంస్థ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రుచిరా జైట్లీ చెప్పారు. యువత ఎక్కువగా ఇష్టపడే 7అప్ విక్రయాలకు ఆంధ్రప్రదేశ్ కీలక మార్కెట్ అని, సహజ పానీయమైన నింబూజ్ మార్కెట్‌లో అగ్రగామిగా ఉందని ఆమె తెలిపారు. సినీనటుడు, 7అప్ ప్రచారకర్త అల్లు అర్జున్ భాగస్వామ్యంలో పెప్సికో నిర్వహించనున్న నృత్య ప్రతిభా ప్రోత్సాహ కార్యక్రమం 7అప్ స్టార్ విత్ అల్లు సెషన్ 2 వివరాలను మంగళవారం హైదరాబాద్‌లో ఆమె వెల్లడించారు. రాష్ట్రంలోని హైదరాబాద్, వరంగల్, కర్నూల్, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నంతో పాటు బెంగళూరులో నిర్వహించే నృత్య పోటీల్లో మొత్తం 20 మందిని ఎంపిక చేస్తామని తెలిపారు. వీరితో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమంలో ఏడుగురిని ఎంపిక చేసి, అర్జున్‌తో తీసే మ్యూజిక్ వీడియోలో కలిసి నర్తించే అవకాశం కల్పిస్తామన్నారు. ఎవరైనా ఈ పోటీలకు హాజరు కావచ్చని, దరఖాస్తుకు 7అప్, నింబూజ్ పెట్ లేబుల్స్ 7 జతపరచాల్సి ఉంటుందన్నారు. ఈనెల 23 నుంచి నవంబరు 23 వరకు ఈ పోటీలు నిర్వహిస్తామని చెప్పారు.



మంగళవారం హైదరాబాద్‌లో సినీనటుడు, 7అప్ ప్రచారకర్త అల్లు అర్జున్‌తో పెప్సికో ఇండియా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ రుచిరా జైట్లీ



© Eenadu

www.eenadu.net